# మండల జిల్లా రాష్ట్ర శాఖలు నిర్వహించవలసిన సమావేశాలు

## కార్యవర్గ సమావేశములు

**మండలస్థాయి:–** మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, మిగతా 5గురు కార్యవర్గ సభ్యులు, జిల్లా కౌన్సిలర్లు, ఆ మండలం నుండి ఎవరైనా జిల్లా, రాష్ట్ర కార్యవర్గంలో బాధ్యత నిర్వహిస్తే వారందరితో సమావేశం జరపాలి. వీరందరూ హాజరగునట్లు మండలశాఖలు చూసుకోవాలి. ఇతర సభ్యులు అవసరం లేదు.

**జిల్లాస్థాయి :–** జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, మిగతా 33మంది కార్యవర్గ సభ్యులు, జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్రబాధ్యులతో నిర్వహించుకోవాలి.

**రాష్ట్రస్థాయి:–** రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, మిగతా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సంఘ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్సీలతో నిర్వహించాలి.

## కార్యనిర్వాహక వర్గ సమావేశములు

**మండలస్థాయి:–** మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు, జిల్లా కౌన్సిలర్లు, మండలం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా, రాష్ట్ర బాధ్యులు, యూనిట్ కార్యవర్గ సభ్యులు, ఇతర సీనియర్ కార్యకర్తలతో నిర్వహించాలి. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఆమోదంతో 7 రోజుల ముందు అనుమతి తీసుకొని వారిని విధిగా ఆహ్వానించాలి.

**జిల్లాస్థాయి:–** జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, 33 కార్యవర్గ సభ్యులతో అన్ని మండల శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను, జిల్లా నుండి రాష్ట్రంలో ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర బాధ్యులను, మాజీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో నిర్వహించాలి. ఈ సమావేశాన్ని 15 రోజుల ముందుగా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల అనుమతి తీసుకొని, వారిని విధిగా ఆహ్వానించాలి.

**రాష్ట్రస్థాయి:–** రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 10 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు, సంఘ ఎమ్మెల్సీలను, మాజీ ఎమ్మెల్సీలను ఆహ్వానించాలి.

## సర్వసభ్య సమావేశములు

**మండలస్థాయి:–** మొదటి సంవత్సరం పూర్తయిన వెంటనే సభ్యత్వ నమోదు పూర్తిచేసుకొని, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, 5గురు కార్యవర్గ సభ్యులు, జిల్లా కౌన్సిలర్లు, మండలం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా, రాష్ట్ర బాధ్యులను, యూనిట్ కార్యదర్శులను, సీనియర్ కార్యకర్తలను, ప్రాథమిక సభ్యులందరితో నిర్వహించాలి. ఈ సమావేశానికి 7 రోజుల ముందుగా సభ్యత్వ రాష్ట్ర, జిల్లా వాటాను చెల్లించి అనుమతి తీసుకొని జిల్లా బాధ్యులను ఆహ్వానించి నిర్వహించాలి. ప్రధాన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టాలి. ఇదే సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండల కార్యవర్గాన్ని తదుపరి సంవత్సరానికి కొనసాగేలా కంటిన్యూషన్ సర్టిఫికెట్ అందజేయాలి.

**జిల్లాస్థాయి:–** మొదటి సంవత్సరం పూర్తయిన వెంటనే అన్ని మండలాల్లో సభ్యత్వ నమోదు పూర్తి చేసి మండల సర్వసభ్య సమావేశాలు నిర్వహించి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యవర్గం, మండల అధ్యక్ష,

ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు, మండల బాధ్యులు, సీనియర్ కార్యకర్తలు, సభ్యులతో నిర్వహించాలి. ఈ సమావేశానికి 15 రోజుల ముందు సభ్యత్వ వాటా చెల్లించి అనుమతి తీసుకొని రాష్ట్ర బాధ్యులను ఆహ్వానించి, నిర్వహించాలి. ప్రధాన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టాలి. ఒకవేళ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించకపోతే తదుపరి సంవత్సరానికి కొనసాగే అర్హత కోల్పోతారు. ఇదే సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిల్లా కార్యవర్గాన్ని తదుపరి సంవత్సరానికి కొనసాగేలా కంటిన్యూషన్ సర్టిఫికెట్ అందజేయాలి.

**రాష్ట్రస్థాయి:-** మొదటి సంవత్సరం పూర్తయిన వెంటనే అన్ని జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్సీలు, సంఘ సీనియర్ కార్యకర్తలతో నిర్వహించాలి. ప్రధాన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టాలి. ఈ సమావేశంలో జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించిన జిల్లాశాఖలను తదుపరి రెండవ సంవత్సరం కొనసాగిస్తూ కంటిన్యూషన్ సర్టిఫికెట్ అందజేయాలి. ఒకవేళ జిల్లాశాఖలు సర్వసభ్య సమావేశం నిర్వహించకపోతే తదుపరి సంవత్సరానికి కొనసాగే అర్హత కోల్పోతారు.

## అత్యవసర సమావేశం

**మండలస్థాయి:-** మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, అత్యవసర కమిటీ సభ్యులు. వారు పై సమావేశాలను నిర్వహించడానికి, ఇంకను ఏవైనా సమస్యలుంటే వాటి విషయంలో నిర్ణయం తీసుకోవాలి.

**జిల్లాస్థాయి:-** జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించి నిర్ణయాలు తీసుకోవాలి.

**రాష్ట్రస్థాయి:-** రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, 10 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో నిర్వహించాలి. ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్సీలను గౌరవ అతిథులుగా ఆహ్వానించాలి.

## కౌన్సిల్ సమావేశాలు

**మండలస్థాయి:-** 2 సం॥లు పూర్తయిన తరువాత ఆ సంవత్సరంకు సభ్యత్వ నమోదు పూర్తిచేసుకొని రాష్ట్ర, జిల్లా వాటాలను చెల్లించి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల అనుమతిని 7 రోజుల ముందుగా తీసుకొని వారిని సమావేశానికి ఆహ్వానించాలి. అందరు సభ్యులతో మండల కేంద్రంలో మండల కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించాలి. ప్రధాన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టి రాబోవు 2 సంవత్సరాలకు నూతన కార్యవర్గ ఎన్నికలు జరపాలి.

**జిల్లాస్థాయి:-** 2 సంవత్సరాలు పూర్తయిన తరువాత జిల్లా సభ్యత్వ రాష్ట్ర వాటాను చెల్లించి 15 రోజుల ముందు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అనుమతి పొంది, వారిని ఆ సమావేశానికి ఆహ్వానించి జిల్లా కేంద్రంలో అన్ని మండలశాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించి, ప్రధాన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టి ఆమోదం పొందిన తరువాత పాత కార్యవర్గాన్ని రద్దుచేసి రాష్ట్ర శాఖ పంపిన ఎన్నికల అధికారులతో రాబోవు రెండు సంవత్సరాలకు నూతన కార్యవర్గ ఎన్నికలు జరుపుకోవాలి.

**రాష్ట్రస్థాయి:-** 2 సంవత్సరాలు పూర్తయిన తరువాత అన్ని జిల్లాశాఖల ఎన్నికలు పూర్తిచేసుకొని 30 రోజుల ముందుగా రాష్ట్ర కార్యవర్గం నిర్దేశించిన చోట రాష్ట్ర కౌన్సిల్ సమావేశము జరిపి ప్రధాన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టి కౌన్సిల్ సమావేశ ఆమోదముతో ఈ కార్యవర్గం రద్దవుతుంది. ప్రత్యేకంగా నియమించబడిన ఎన్నికల అధికారి తదుపరి 2 సంవత్సరాలకు రాష్ట్ర కార్యవర్గాన్ని ఎంపిక చేస్తారు. ఈ కౌన్సిల్ సమావేశం రెండు రోజులు జరుపబడుతుంది.